RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ బుధవారం 01.01. 2026 సంపుటి : 03 సంచిక : 31 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Wednesday 30.12.2025 Volume: 03 Issue 31 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక






# ఎందుకింత నిర్లక్ష్యం?

## బెల్లంపల్లిలో శిథిలమైపోతున్న దొరల బంగ్లాలు

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 31:**

సింగరేణి ప్రాంతమైన బెల్లంపల్లిలో సింగరేణి యాజమాన్యం ఉన్నతాధికారుల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన దొరల బంగ్లాలు శిథిలమైపోయాయి. బెల్లంపల్లి ఏరియాలో ఒకప్పుడు దేదీప్యమానంగా వెలుగొందిన భూగర్భగనులు ఒక్కొక్కటిగా మూతబడడంతో యాజమాన్యం బొగ్గు ఉత్పత్తిని సాధించే దిశగా ఏరియాలోని గోలేటి ప్రాంతానికి బెల్లంపల్లి సింగరేణి జిఎం, స్టోర్స్, వివిధ విభాగాల కార్యాలయాలను తరలించింది. డోర్లీ , కైరిగూడ ఓపెన్ కాస్ట్ గనులను ప్రారంభించింది. సింగరేణి కార్మికులను, ఉద్యోగులను బెల్లంపల్లి ప్రాంతం నుండి బదిలీ చేసింది. మరి కొంతమంది కార్మికులను ఇతరత్రా కారణాలను చూసి కుదించింది. సింగరేణి సంస్థలో ప్రధానమైన డీజీఎం, డి వై జి ఎం, మేనే జర్, అండర్ మేనేజర్, క్లారికల్ గ్రేడ్ స్థాయి అధికారులను గోలేటి ప్రాంతానికి బదిలీ చేసింది. వారి కోసం సింగరేణి యాజమాన్యం గోలేటి ప్రాంతంలో మళ్లీ కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి సౌకర్యవంతమైన బంగ్లాలను నివాసాల కోసం నిర్మించింది. దీంతో సింగరేణి అధికారులు బెల్లంపల్లి ప్రాంతాన్ని వీడి గోలేటిలో ఉండడంతో ఒకప్పుడు సింగరేణి జిఎం, అడిషనల్ ఎస్పీ స్థాయి పోలీసు అధికారులు ఈ బంగ్లాల్లో నివాసం ఉండేవారు. వీరితోపాటు సంస్థ ఉద్యోగులు, వివిధ విభాగాల సిబ్బంది కుటుంబాలతో సందడిగా కనిపించిన బూద గెస్ట్ హౌస్ ప్రాంతంలోని దొరల బంగ్లాలు బూత్ బంగ్లాలుగా మారిపోయి విష సర్పాలకు నివాసాలుగా మిగిలిపోయాయి. దొరల బంగ్లాలు పూర్తిగా శిథిలమై కూలిపోయి దర్శనమిస్తున్నాయి. అప్పట్లో సింగరేణి యాజమాన్యం లక్షల అధిరూపాయలను వెచ్చించి బూద గెస్ట్ హౌస్ ప్రాంతమంతా బీటీ రోడ్లను కూడా నిర్మించింది. దొరల బంగ్లాల చుట్టూ పూలవనాలను, పార్కులను ఏర్పాటు చేసింది. కానీ ప్రస్తుతం ఈ ప్రాంత మంతా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో అటవీ ప్రాంతంలో మారి పోయింది. బూద గెస్ట్ హౌస్, ఎల్లందు క్లబ్ ప్రాంగణం మాత్రమే వినియోగంలో ఉన్నాయి. శిథిలమై పోతున్న దొరల బంగ్లాలను సింగరేణి యాజమాన్యం పూర్తిగా గాలికొది లేసిందన్న విమర్శలు విని పిస్తున్నాయి. నూతన భూగర్భగనులకు శ్రీకారం చుడితే తప్ప మళ్ళీ ఈ ప్రాంతానికి పూర్వ వైభవం వచ్చేలా కనిపించడం లేదు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం కనిపిస్తుంది. కోట్లాది రూపాయలను ఖర్చు చేసి నిర్మించిన దొరల బంగ్లాలకు మరమ్మతులు జరిపించి ప్రభుత్వ అధికారులకు, ప్రైవేటు వ్యక్తులకు అద్దె ప్రాతిపాదికన కేటాయిస్తే సంస్థకు ప్రయోజనకరంగా మారడమే కాకుండా కళ తప్పిన ఈ ప్రాంతానికి కొత్త రూపు చేకూరుతుందని బెల్లంపల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



పిచ్చి మొక్కల మధ్య శిథిలమై దర్శనమిస్తున్న దొరల బంగ్లా



పనికిరాకుండా పోయిన గ్రేడ్ 2 అధికారుల క్వార్టర్లు

సింగరేణి ప్రాంతమైన బెల్లంపల్లిలో సింగరేణి యాజమాన్యం ఉన్నతాధి కారుల కోసం లక్షలాది రూపా యలు వెచ్చించి నిర్మించిన దొరల బంగ్లాలు శిథిలమైపోయాయి. సింగరేణి సంస్థలో ప్రధానమైన డీజీఎం, డి వై జి ఎం, మేనే జర్, అండర్ మేనేజర్, క్లారికల్ గ్రేడ్ స్థాయి అధికారులను గోలేటి ప్రాంతానికి బదిలీ చేసింది. వారి కోసం సింగరేణి యాజమాన్యం గోలేటి ప్రాంతంలో మళ్లీ కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి సౌకర్య వంతమైన బంగ్లాలను నివాసాల కోసం నిర్మించింది. దీంతో సింగరే ణి అధికారులు బెల్లంపల్లి ప్రాంతా న్ని వీడి గోలేటిలో ఉండడంతో ఒకప్పుడు సింగరేణి జిఎం, అడిషన ల్ ఎస్పీ స్థాయి పోలీసు అధికారు లు ఈ బంగ్లాల్లో నివాసం ఉండేవారు. వీరితోపాటు సంస్థ ఉద్యో గులు, వివిధ విభాగాల సిబ్బంది కుటుంబాలతో సందడిగా కనిపిం చిన బూద గెస్ట్ హౌస్ ప్రాంతం లోని దొరల బంగ్లాలు బూత్ బంగ్లాలుగా మిగిలిపోయాయి.

# అగ్రంపాడు జాతర భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

## అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి


### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**జనోదయ, ఆత్మకూరు, డిసెంబర్ 31:**

అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశించారు.బుధవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం నందు జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.భక్తుల సౌకర్యార్థం తాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ



జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు, అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం,నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు,108 వాహనం అదుబాటులో ఉంచుట, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని, శానిటేషన్, జాతరకు వచ్చే అన్ని లింకు రోడ్ల మరమ్మతులపై సూచనలు చేశారు.


నూతన
సంవత్సర
శుభాకాంక్షలు
2026
నూతన సంవత్సర శుభ సందర్భంగా జనోదయ - వాస్తవం పత్రిక పాఠకులకు,
ప్రకటన కర్తలకు శ్రేయోభిలాషులకు తెలంగాణ
ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.
కొత్త సంవత్సరం ఆరోగ్యం, శాంతి,సుఖసంతోషాలతో
నిండి ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.ప్రజల గొంతుకగా,
నిజాయితీగల జర్నలిజంతో సమాజ అభివృద్ధికి
జనోదయ ఎల్లప్పుడూ అంకితంగా ఉంటుంది.
కొత్త ఆశలు,కొత్త విజయాలతో
ముందుకు సాగుదాం.
మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ పత్రిక వ్యవస్థాపకులు,ప్రధాన సంపాదకులు
సామల విజయ్
జనోదయ పత్రిక ఇన్చార్జ్

ములుగు జిల్లా పర్యాటకులకు భూ తల స్వర్గధామంగా ఉందని, సహజ సిద్ధ ప్రకృతి అందాలు, భక్తి - ఆ నందం - ఆహ్లాదంతో పాటు చారి త్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ము లుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు, మేడారం భక్తులకు సాదర ఆహ్వా నం పలుకుతున్నాం అని రాష్ట్ర పం చాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

# పర్యాటకులకు భూతల స్వర్గంగా ములుగు

**ప్రకృతి అందాలతో పాటు భక్తి, ఆహ్లాదం**

**చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు**

**మేడారం భక్తులకు కనువిందు**

**త్వరలో రామప్ప సరస్సు మధ్యన ద్వీపకల్పం**

**మంత్రి సీతక్క**



**జనోదయ, ములుగు, డిసెంబర్ 31:**

ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని, సహజ సిద్ధ ప్రకృతి అందాలు, భక్తి – ఆనందం – ఆహ్లాదంతో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు, మేడారం భక్తులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్‌లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ , తాడ్వాయి హాట్స్, రెండు సఫారీ వాహనాలను మంత్రి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడ్వాయి హాట్స్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ జాతులకు చెందిన వృక్షాల గూర్చి, అరుదైన జాతుల వృక్షాల గురించి వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను మంత్రి సీతక్కకు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్‌లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్‌లోని తాడ్వాయి హాట్స్‌ను ఆధునీకరణంగా సుందరీకరించి ప్రకృతి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ పరిధిలోని తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన 6 హాట్స్‌ను,18 కిలోమీటర్లు మేర సఫారీ చేయడానికి 2 సఫారీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా పేరు చెప్పగానే ఎంతో మంది పర్యాటకులకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని భక్తితో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు గుర్తుకు వస్తాయని అన్నారు.

**ఆది తల్లి ఘట్టమ్మను దర్శించుకోవడం ఆనవాయితీ...**


పర్యాటకులు, భక్తులు ములుగు ప్రాంతానికి రావడంతోనే ఆది దేవత ఘట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని, రామప్ప సరస్సు మధ్య గల ద్వీపకల్పంలో నూతనంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రకృతి సహజ సిద్ధంగా కొండల మధ్య కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సు ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, వచ్చే పర్యాటకులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా సరస్సు మధ్యలో కాటేజీలను నిర్మించడం జరిగిందని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర , తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కూడా ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు.

**జనవరి 28 నుండి 31 వరకు మహా జాతర...**

జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే మేడారం మహా జాతరకు భక్తులు విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. పస్రా, తాడ్వాయి జాతీయ రహదారి నుంచి మూడు కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇసుక తిన్నెలు కలిగిన బ్లాక్ బెర్రీ ఐలాండ్‌ను మరల పునః ప్రారంభించడం జరిగిందని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు నైట్ క్యాంప్ విడిది కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**ఆయుర్వేద మూలికలకు పెట్టింది పేరు...**

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆయుర్వేద మూలికలు కలిగిన ప్రాంతంగా పేరు పొందిందని, తెలంగాణ నయాగరా బొగత వాటర్ ఫాల్స్ చూపరులను ఇట్టే ఆకటుకుంటుందని పేర్కొన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రదేశాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు, భక్తులకు ప్రకృతి సహజసిద్ధమైన పర్యాటక ప్రదేశాలు, స్వఛమైన గాలి లభ్యం అవుతుందని తెలిపారు.



**సెలవు దినాలను ఉపయోగించుకోండి...**

చాలామంది సెలవు దినాలలో సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి పర్యాటక ప్రదేశాలను చూడటానికి వెళుతుంటారని, హైదరాబాద్ కేంద్రానికి సుమారు 250 కిలోమీటర్లు, హనుమకొండ కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చూడటానికి విచ్చేయాలని కోరారు. వారందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు.





# కొండాపూర్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో నూతన పరిశ్రమలు

**ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**జనోదయ:హైదరాబాద్:** మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కులో వెయ్యి కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో తనను కలిసిన కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులతో శ్రీధర్ బాబు బేటీ అయ్యారు. సమావేశంలో టిజిఐఐసి ఎండీ శశాంక ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో మొత్తం 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఇందులో 36 పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి చేసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. ఇవి ప్రారంభమైతే 5 వేల మంది యువతకు తక్షణం ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. మరో నెల రోజుల్లోగా విద్యుత్తు సంబంధిత సమస్యలన్నిటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సాధ్యమైనంత త్వరలో అన్ని పరిశ్రమలు ఉత్పాదన మొదలు పెట్టేలా మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ పెట్టుబడుల విభాగం డైరెక్టర్ మధుసూదన్, పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షుడు కె.శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి ఎ.సాంబశివరావు, ట్రెజరర్ సిహెచ్. అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ స్వామి, ఎ.వి.రమణ, నవనీత్ జైన్, సంతోష్ కుమార్, కెవిఆర్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అవాస్తవ ప్రచారం

**-అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం**

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ -**

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 31:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని, అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. అన్నారు. బుధవారం మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయస్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్‌లో అప్ లోడ్ చేయడంతో పాటు పనుల జియో టాగింగ్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి







పబ్లిక్ పోర్టల్‌లో ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సెంతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్‌లో ఫోటో అప్ లోడ్ చేసి ఉండవచ్చని అన్నారు. జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎంబి, మస్టర్లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాంటిసోరి పాఠశాలలో ముగ్గుల పోటీలు



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 31:** పట్టణంలోని దీపక్ నగర్ మాంటిసోరి హైస్కూల్లో డిసెంబర్ 31ను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని అందమైన ముగ్గులను ప్రదర్శించారు. రంగవల్లులను ప్రదర్శించారు. అంతకుముందు పాఠశాల కరస్పాండెంట్ పోలీ శ్రీనివాస్ ముగ్గుల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. డిసెంబర్ 31ను పురస్క రించుకొని పాత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యార్థినిలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొనగా పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జనోదయ: మంచిర్యాల:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహసిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

## కర్రలే ఆధారం

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 31:**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా పంట పొలాల్లో విద్యుత్ తీగలకు కర్రలే ఆధారంగా నిలుస్తున్నాయి. కాసిపేట మండలంలోని ముత్యం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల కోమటి చేను ఫీడర్ లో విద్యుత్ సరఫరా సక్రమంగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ ఫీడర్ నుండి మార్క సత్తమ్మ పొలం వరకు విద్యుత్ స్తంభాలు అక్కడక్కడ మాత్రమే ఏర్పాటు చేయడంతో విద్యుత్ తీగలు పొలాల మధ్య కిందికి వంగి ప్రమాదకరంగా మారాయి. గాలి వీచినప్పుడు గాని, పక్షులు వాలినప్పుడు గాని విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని రైతులు గోడు వెల్లబోసుకున్నారు. మూడు సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు తప్ప నేటికీ ఏర్పాటు చేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై హైదరాబాద్ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. విద్యుత్ సిబ్బంది పట్టించుకోకపోగా ప్రైవేటు వ్యక్తులతో ఫీడర్ పరిధిలో విద్యుత్ స్తంభాలు ఎక్కిస్తూ విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు ఫీజులు పెట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు రైతుల దగ్గర నుండి పెట్రోల్ చార్జీలు పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బోర్ లకు విద్యుత్ సరఫరా సక్రమంగా అందకపోవడంతో పొలాలు బీళ్ళు పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏఈ, జేఎల్ఎంల పర్యవేక్షణ పూర్తిగా కుంటుబడిందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు కోమటి చేను ఫీడర్ పరిధిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి తాము ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని రైతులు వేడుకుంటున్నారు.



పంట పొలాల్లో కిందికి వంగిన విద్యుత్ తీగలను కర్రలతో సరిచేసిన దృశ్యం

## ఘనంగా
## నూకల రమేష్ జన్మదిన వేడుకలు



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 31:**

టీపీసిసి సభ్యులు నూకల రమేష్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లో బుధ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ముజాహిద్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో నాయకత్వం కొరత ఉన్న సమయంలో పార్టీని పటిష్ఠ పరచడానికి నూకల రమేష్ ఎనలేని కృషి చేశారని , ప్రతి గల్లీకి తిరుగుతూ ప్రతి ఇంటి గడప తట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని ఆయన సేవలను కొనియాడారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడానికి గట్టి పునాది వేశారని , కాంగ్రెస్ పెద్దలు అధిష్టానం ఇచ్చిన హామీ ప్రకారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లు నూకల రమేష్‌కి రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇప్పించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషికి తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొప్పర్తి నవీన్, నడిగోట నరేందర్, రంజిత్, సల్లూరి సుధాకర్, కామెర సతీష్, అనిరుద్ , వెంకటేష్, రామస్వామి, బైర్నేని రాజేష్, గుంటి మహేష్ సంతోష్, తూటి సతీష్‌లు పాల్గొన్నారు.

## మండలంలో నట్టల నివారణ మందుల పంపిణీ

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 31:**

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నటన నివారణ మందులు మండలంలో పంపిణీ చేశారు బుధవారం మండలంలోని శంకరపల్లి, చిర్రకుంట గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పశు వైద్యులు తిరుపతి ఆధ్వర్యంలో సుమారు 1000 పైగా మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు అంద జేశారు. ఈ సందర్భంగా పశు వైద్యుడు తిరుపతి మాట్లాడుతూ నట్టల మందు తాగించడం వలన మేకలు, గొర్రెలు ఆరోగ్యంతో ఉంటాయని, వాటి పిల్లలు త్వరగా పెరిగి పాడి రైతులకు లాభం చేకూరుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మండలం లోని మేకలు, గొర్రెల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందించాలని కోరారు. త ఈ కార్యక్రమంలో శంకరపల్లి, చిర్రకుంట గ్రామాల సర్పంచులు పెరుమాండ్ల వెంకటేష్, రామటెంకి శ్రీలత, గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్, ఎల్ఎస్ఏ కృష్ణవేణి, గోపాలమిత్ర రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రామగుండం ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన స్వర్ణకార సంఘం నాయకులు

**జనోదయ, గోదావరిఖని, డిసెంబర్, 31:**

స్వర్ణకారుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా గొంతెత్తిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌ని మణికొండలోని వారి నివాసంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచీకరణ, కార్పొరేటీకరణ ప్రభావంతో వృత్తులు కోల్పోయి ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విం జమూరి రాఘవ చారి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని విశ్వకర్మలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.... తాను చిన్ననాటి నుంచి విశ్వకర్మ కుటుంబాలతో కలిసి పెరిగానని, వారి కష్టాలు తనకు దగ్గరగా తెలుసని తెలిపారు. ఒకప్పుడు వెలుగొందిన విశ్వబ్రాహ్మణ జాతి నేడు కార్పొరేటీకరణతో సంక్షోభంలోకి వెళ్లిందన్న ఆవేదనతోనే అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించానని అన్నారు. సభానంతరం ముఖ్యమంత్రిగారితో మాట్లాడగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేను



కలిసిన వారిలో ప్రధాన కార్యదర్శి చెవురి వెంకటస్వామి, కార్యదర్శి సతీష్ చారి, సలహాదారులు గౌరోజు రత్నమా చారీ, సహాయక కార్యదర్శులు కొక్కొండ రమేష్ బాబు, గుగ్గిళ్ల రవీంద్రాచారీ, సుంకోజు పోతులూరి చారీ, విం జమూరి వెంకటాచారీ ఉన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

ఉమ్మడి జిల్లా ప్రతినిధి జనోదయ, డిసెంబర్ 28: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తుందని తెలిపారు. మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.మంచిర్యాల శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో ప్రోత్సహిస్తూ పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.**ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహసిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.**



## డిసెంబర్ 31న మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

—— ఎస్సై వంశీకృష్ణ

**జనోదయ, గంగాధర డిసెంబర్ 28:**

డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో మండలంలో కఠిన భద్రతా నిబంధనలు అమలు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి మండల వ్యాప్తంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎలాంటి సడలింపులు లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకల సందర్భంగా డీజేలు వాడటం పూర్తిగా నిషేధమని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

అలాగే ప్రజలు శాంతియుతంగా, సురక్షితంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

☐ ప్రజలకు ముఖ్య సూచనలు:

- డిసెంబర్ 31 రాత్రి అనవసరంగా రోడ్లపై తిరగరాదు
- రోడ్లపై గుమిగూడటం, కేక్ కటింగ్ చేయడం పూర్తిగా నిషేధం
- మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తారు
- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
- అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదు
- బైక్‌లపై ముగ్గురు ప్రయాణించరాదు
- అనుమతి లేని డీజేలు, అధిక శబ్దం చేసే స్పీకర్లు నిషేధం
- రోడ్లపై రచ్చలు, గొడవలు, అసభ్య ప్రవర్తన చేయరాదు
- మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు
- ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా వేడుకలు నిర్వహించరాదు

పై సూచనలను అతిక్రమించిన వారిపై వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం వంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.






# జగిత్యాలలో.. దాడిలో వ్యక్తి మృతి:

## డబ్బుల విషయంలో గొడవ... దాడిలో వ్యక్తి మృతి

జనోదయ, జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 31: జగిత్యాల జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కరీంనగర్ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట డబ్బుల లావాదేవీలకు సంబంధించిన వివాదం ప్రాణాంతకంగా మారింది. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించాలని అడిగిన జగిత్యాల శివారు గోవింద పల్లెకు చెందిన కొలగాని అంజయ్య అనే వ్యక్తిపై దాడి జరగడంతో ఆయన మృతి చెందారు. కొలగాని అంజయ్య మరో వ్యక్తికి అప్పుగా కొంత డబ్బు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విషయమై బుధవారం రాత్రి రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు అతడిని కలసి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటల వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన అప్పు తీసుకున్న వ్యక్తి తన కుమారులను అక్కడికి పిలిపించి, అప్పు ఇచ్చిన వ్యక్తిపై దాడికి పాల్పడినట్లు సమాచారం. దాడి తీవ్రతకు బాధితుడు రోడ్డుపై కూలిపోయాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతను తన ద్విచక్ర వాహనంపై హాస్పిటల్ కు వెళ్ళగా అక్కడ చికిత్స మొదలవుతుండగానే మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సంఘటనతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, స్థానికులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ కార్నివాల్

**జనోదయ మందమర్రి డిసెంబర్ 31:**
మండలం లోని తిమ్మాపూర్ గ్రీన్ వుడ్ సీబీఎస్ఈ పాఠశాలలో స్పోర్ట్స్ కార్నివాల్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో గత నాలుగు రోజులుగా విద్యార్థులకు ఖోఖో, కుర్చీ, రన్నింగ్, క్యారమ్స్, త్రో బాల్, చెస్, హ్యాండ్ బాల్, త్రో బాల్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించగా చివరి రోజు బుధవారం ముగింపు వేడుకలకు పాఠశాల డైరెక్టర్ జి భరద్వాజ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మానసికొల్లాసం, శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు లీడర్ పై మక్కువ పెంచుకొని రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులు గా రాణించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు వారికి నచ్చిన క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులు భౌతికంగా ఎదగడమే కాకుండా వారిలో జ్ఞాపక శక్తి పెరుగుతుంద న్నారు. పాఠశాల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావన అలవడుతుందన్నారు. పాఠశాలలో విద్యతో పాటు వికాసం తప్పనిసరని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం పాఠశాలలో స్పోర్ట్స్ కార్నివాల్ ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వుడ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజియం పవన్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, వైస్ ప్రిన్సిపాల్ జి తిరుపతి, పిఈటి సాగర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై అసత్య ప్రచారాలు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**డిసెంబర్ 31, 2025: జనోదయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని, సోషల్ మీడియాలో జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయస్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.ఎస్.ఆర్., డి ఎం ఎఫ్ టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్ లో అప్ లోడ్ చేయడంతో పాటు పనుల జియో టాగింగ్ జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి పబ్లిక్ పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సైతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్ లో ఫోటో అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎం.బి., మస్టర్ లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు.



# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థ పేరు మార్పిడి

**జనోదయ మందమర్రి , డిసెంబర్ 31**

పట్టణంలోని శివాని స్కూల్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శివాని శ్రీరామ్ స్కూల్ గా పేరు మార్చి ఉపాధ్యాయుల నియామకాన్ని చేపడుతున్నారని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాల యజమాన్యపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి
(టీవీజెఎస్) జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శివాని స్కూల్" పేరుతో నడుస్తున్న పాఠశాలకు విద్యాశాఖ నుండి ఎలాంటి షిఫ్టింగ్ అనుమతులు లేకుండా, బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాకముందే, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా "శివాని శ్రీ రామ్ స్కూల్" పేరుతో కొత్తగా స్కూల్ నిర్వహణకు సిద్ధమవుతున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా జి.ఓ. నెం.1 ప్రకారం కనీస మౌలిక వసతులు లేకుండానే, విద్యాశాఖ, స్థానిక సంస్థలు, ఫైర్, మున్సిపల్ ఇతర సంబంధిత అధికారుల అనుమతులు పొందకుండానే, ఒకే క్యాంపస్‌లో స్కూల్, జూనియర్/డిగ్రీ కాలేజ్‌ను కలిపి నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తూ, ప్రకటనలు ఫ్లెక్సీల ద్వారా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకాలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహించడం వలన విద్యార్థుల భద్రతకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యాసంస్థ పై తక్షణమే విచారణ చేపట్టి,అనుమతులు లేకుండా జరుగుతున్న టీచర్ల నియామకాలను నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో టీవీయువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షైక్ సల్మాన్ పాష లు పాల్గొన్నారు.

